# దేవుని యొక్క సర్వశక్తి

## మన దేవుడు "క్షీణించువాడు" కాడు

దేవుని గూర్చిన ఏ చర్చయైన అనేక కారణాలను బట్టి ఆటంకపరచబడుతుంది. వాటిలో అతి ప్రాముఖ్యమైనది ఆయనను గూర్చిన అవగాహన లోపించినందుననే అయ్యుండవచ్చు. దేవుని ఉనికిని గూర్చి మనం ఎదుర్కొన్నప్పుడు, యోబువలె, తాను ప్రత్యుత్తర మిచ్చినట్టే మనమును యివ్వవలసివస్తుంది: "ఆలాగున వివేచన లేనివాడనైన నేను ఏమియు నెరుగక నా బుద్ధికి మించిన సంగతులను గూర్చి మాటలాడితిని" (యోబు 42:3బి).

దేవుని గూర్చి చర్చించడంలో ఉండే మరొక కష్టమేమంటే ఆయన ఏ కాలంలో ఏమైయున్నాడో ఆ సంగతులను ఒకదాని తరువాత మరొకటి చర్చించవలసియుంటుంది. దేవుడు ఒకేసారి సర్వవ్యాపి, సర్వము నెరిగినవాడు. సర్వశక్తుడై ఉన్నాడు, అయితే ఈ విశేషాలను మనం ఒకదాని తరువాత మరియొకటి చర్చించవలసిన వారమైయున్నాం. మనం దీన్ని చేస్తూ ఉండగా, మన ఆలోచనలలో దేవుడు ఒకేసారి ఉన్నాడు, ఎరుగుతాడు, పని చేస్తాడన్న విషయాలను నిలుపుకోవాలి. ఆయన ఉనికి ఎన్నటికిని అంతంకాదు, ఆయన తెలివి ఎన్నటికిని లోపించదు, ఆయన శక్తి ఎన్నటికి క్షీణించదు.

దేవుణ్ణి ఎక్కువ సంపూర్ణంగా గ్రహించాలనే మన నిరీక్షణ యుక్తిగల పరిశోధనా సామర్థ్యమువలన గాక తన యిష్టపూర్వకంగా ఆయనను గూర్చి తన్ను తాను బయలుపరచు కొనడంవలననైనదై యుండాలి. ఇది ఆయన తన ప్రకృతి (సృష్టి) యందును, క్రీస్తు (తన కుమారునియందును) నందును, మరియు లేఖనములయందు (తన వాక్యమునందును) జరిగించినందున మనము కృతజ్ఞతగలవారమై యుండాలి. అక్కడ మనం కనుగొనే సర్వశక్తుడగు దేవుని కొరకు లేఖనములవైపుకు మరలుదాం.

### పాత నిబంధనయందు చిత్రింపబడిన ఆయన శక్తి

ఆయన మహా గొప్ప కార్యాలయందు కన్పించునట్లు పాత నిబంధన ఆయన సర్వ శక్తిని నొక్కి పలుకుతుంది. భౌతిక అతీతమైన లేక మనోగోచరమైన భావాలనుండి దేవుని యిది తొలిగించదు. ఏదియెలాగున్నా, అలాటి భావనలు పాత నిబంధనలో నిజానికి అరుదుగా ఉన్నాయి. అయితే, అలాటి దేవుని శక్తి చరిత్రను మార్చుతున్నట్టు పాత నిబంధనలో మనము కనుగొనగలం. ఐగుప్తు రాజ్యం తెగుళ్లచేత తీవ్రంగా దెబ్బతిన్నది (నిర్గమ. 7-11). ఇశ్రాయేలీయులు తప్పించుకునేలా ఎర్ర సముద్రము రెండు భాగాలు అయ్యింది కాని ఐగుప్తు సైన్యాన్ని అది నాశనం చేసింది (నిర్గమ. 14;15). దేవుని ప్రత్యక్షతవలన సీనాయి పర్వతం వణకింది, పొగరాజింది, జనులు భయాక్రాంతులయ్యారు.

నిబంధన మందసాన్ని మోషే యాజకులతో యొర్దాను నది జలాలు నిలిపివేయబడగా ఇశ్రాయేలీయులు నదిని దాటారు (యెహోషువ 3; 4). "కేకలు వేయుడి, యెహోవా ఈ పట్టణమును మీకు అప్పగించియున్నాడ"ని యెహోషువా జనులకు యిచ్చిన ఆజ్ఞను స్థిరపరచుతూ ఎరికో గోడలు కూలిపోయాయ్ (యెహోషువా 6:16బి). లెక్కలేనన్ని ఉదాహరణలను చేర్చవచ్చు, గాని దైవికమైన శక్తికి ఈ కొద్ది ఉదాహరణలు సరిపోతాయి.

దేవుని ప్రజలు దేవుని శక్తిని ఆయన కటాక్షమునకు అడుగున ఉన్నట్టు చూచారు. వారితో దేవుని వైఖరికి వారి చరిత్ర ప్రదర్శనగా ఉంది. దేవుని భద్రతయందలి వారి విశ్వాసము ఆయన శక్తియందు విశ్వాసముంచడమే. దేవుని శక్తిని గూర్చిన వారి ఒప్పుదల, దైవికంగా ఉపయోగించబడినదై, అనేక కీర్తనలలో కూడా మూలరాయిగా నిలిచియుంది. ఉదాహరణకు, మనం యిలా చదువుతాం, "మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు. ఆయనే నాకు ఆశ్రయము నా కోట నేను నమ్ముకొను నా దేవుడని. నేను యెహోవాను గూర్చి చెప్పుచున్నాను!" (కీర్తన. 91:1, 2).

ఆయనను వారు నమ్ముకొనగలిగితే, ఆయన వారికి గొప్ప ఆశ్రయమును దుర్గమునై యుంటాడని జనులు నిశ్చయత కలిగియున్నారు. దేవునియందలి వారి విశ్వాస నిశ్చయత ఆయన వారి అవసరతలు తీర్చి వారిని విడిపించడానికి యిష్టపడతాడనే నమ్మకం మీద మాత్రమే గాక, ఆయన ఆలాగు చేయుటకు సమర్థుడు అని వారాయనయందు ఉంచిన విశ్వాసం మీద కూడ ఆధారపడుతుంది.

## ఆయన శక్తి ఆయన నామమునకు ఆరోపించబడింది

ఆయన శక్తియందు వారికున్న నమ్మకానికి రుజువుగా ఇశ్రాయేలీయులచే దేవునికి అనేక పేర్లు ఆరోపించబడ్డాయి. కీర్తన. 91లో మూడు ఉదాహరణలను మనం చూస్తాం. మొదటిది, *'elyon* అనేదానికి తర్జుమాగా, "మహోన్నతుడు," అనేది. రెండవ పదం, *'El* కనానీయుల ప్రధాన దేవతకు ఆరంభ కనానీయుల పేరు. "బలమైన శక్తివంతుడైన వాడు" అని అర్థం.[1] విగ్రహారాధనా మతంనుండి అది శుద్ధీకరించబడిన పిమ్మట, " *'El*" అనేది హెబ్రీయుల సజీవుడగు సత్య దేవునికి వర్తింపజేయబడింది. కీర్తన. 91లో ఆ నామము అత్యున్నతమైన స్థాయిలో ఉపయోగించబడింది. *'Elyon* "సర్వశక్తుడు" అనేది అత్యున్నతమైన శక్తిగలవాడు అని చెప్పుతుంది. ఇశ్రాయేలు తల్లిదండ్రులు తమ పిల్లలకు పెట్టిన పేర్లయందు సూచింపబడినట్టు, దేవుని శక్తి ఆయన కరుణాహస్తపు భద్రతను ఇశ్రాయేలీయులు సన్నిహితంగా ఎరిగియున్నారు. ఉదాహరణలు ఏలీ, సమూయేలు, ఏలీయా అనేవి. కీర్తన. 91లో మూడవ ఉదాహరణ, దేవుని శక్తియందలి ఇశ్రాయేలీయుల నమ్మకం *Shaddai*, "సర్వశక్తుడు" అని తర్జుమా చేయబడిన దానిలో కన్పిస్తుంది.

## ఆయన శక్తి క్రొత్త నిబంధనలో వెలిబుచ్చబడింది

తన చిత్తము చొప్పున జరిగించు సర్వశక్తుడగు దేవుని క్రొత్త నిబంధన కూడా

చిత్రిస్తుంది. "మనుష్యులకు అసాధ్యములైనవి దేవునికి సాధ్యములు" ప్రతిపాదనల వంటివి (లూకా 18:27) ఈ విషయాన్ని నేరుగా ముందుకు తెస్తాయి. పాత నిబంధనలో వలెనే, తన ప్రజల యొక్క క్షేమంకొరకు ఆయన శక్తి ఉపయోగించబడుతుందనే దానితో జతచేసి క్రొత్త నిబంధన దేవుని సర్వశక్తిని గూర్చిన దృఢ విశ్వాసాన్ని సూచిస్తుంది: "... దేవుడు మనపక్షముననుండగా మనకు విరోధి యెవడు?" (రోమా 8:31). కాపాడి, అవసరతలు తీర్చి, తన ప్రజలను ఆయన విడిపిస్తాడనే దేవుని సామర్థ్యాన్ని గూర్చిన నిశ్చయత ఆయన సమీపంగా ఉన్నాడనే విశ్వాసానికి (అపో. 17:27బి) మరియు వారి జీవితాన్ని గూర్చిన ప్రతి వివరణ ఎరిగియున్నాడన్న గ్రహింపుతో సంబంధం కలిగియుంది (మత్తయి 10:29–31).

బైబిల్లో మనకు పరిచయం చేయబడిన దేవుడు దూరముగానున్నవాడో, ఎరుగని వాడో, లేక బలహీనుడో కాదు. వాస్తవానికి, "దేవుని అపరిమితత్వం" అనే ఈ భాగమంతా, ఆయన అన్నిచోట్ల ఉండేవాడు, సర్వము నెరిగినవాడు, సర్వశక్తుడు అనియే నొక్కి చెప్పబడుతుంది. ఆయన దైవవాదంలో (Deism) వర్ణింపబడిన దేవుడు కాదని దీని భావం: వ్యక్తి నిరపేక్షంగా ప్రపంచంనుండి వెనుకకు తగ్గి దాని సృష్టిలో నిర్వహణను వేడుకగా చూడడానికి దేవుడు తన మహా గొప్ప శక్తిని ఉపయోగించ లేదు. లేదా ఆయన అద్వైతం (Pantheism)లో చెప్పబడిన దేవుని వంటివాడు కాదు: దేవుడు ఈ విశ్వానికి మనస్సు లేక ఆత్మయై ఉండి నిర్వహించుచున్నాడని, ఉన్నది అనేది ఏదైనా అది దేవుడనే భావం యిందులో యిమడదు. ఆయన తత్వశాస్త్రం – దైవశాస్త్ర (Philosophy-Theology) విధానంలో చెప్పబడ్డ దేవుడు కాదు: తన సృష్టిలో ఆయన పనిచేస్తూ ఉండగా చట్టబద్ధమగు వాటి చర్యలో ఆయన ఎంతగా నిమగ్నమైయున్నాడంటే ఆయన వాటిచేత మార్చబడ్డాడని ఈ సిద్ధాంతం అంటుంది.[2] దేవుడు సృష్టికి సమీపంగాను అతీతుడుగాను ఉండి, మన వ్యక్తిగతమైన గమ్యాలతో చేర్చి సమస్తానికి ఆయన కార్యనిర్వాహకుడుగా ఉన్నాడు.

మనం సంపూర్ణంగా దేవుని మీద ఆధారపడవచ్చు. వెలిగింపబడిన విశ్వాసం ద్వారా బహు శక్తివంతమైన, జీవితాన్ని మార్పు చేసే కార్యాన్ని – మన విమోచనను యిది మనకు సాధ్యం చేస్తుంది. చరిత్రనంతటిని మలుపు తిప్పే విషయం, క్రీస్తు సిలువ వేయబడడమైయుంది. ఆ చారిత్రక క్షణంలో, ముసుగు తీసివేయబడి, దేవునితో నరునికి నూతన బాంధవ్యం సాధ్యం చేయబడింది. క్రీస్తుయొక్క సిలువ మరణం, పునరుత్థానాల వలన దేవునితో నిత్యము సంతోషంగా ఉండే బాంధవ్యం సాధ్యపరచబడినదై, చరిత్ర దాని చుట్టు త్రిప్పబడింది. ఇది క్రీస్తు సువార్త, శుభవార్త, ఈ పనిని సంపూర్తి చేయడం అనే కార్యక్రమం యొక్క ఫలితం దేవునిమీద ఆధారపడియున్నదనుకో.

## వర్తింపులు

దేవునికి సమస్తమును సాధ్యమే అనే మన విశ్వాసము, మన జీవితాలను మన మతాన్ని రూపుదిద్దుతుంది. ఏదియెలాగున్నా, మన విశ్వాసము "గుడ్డి" విశ్వాసం కాదు.

దేవుని శక్తిని గూర్చిన కష్టమైన ప్రశ్నలను మనం ప్రక్కనే పెట్టివేయం. వాటిని మనం ఎదుర్కోవాలి. ఈ ప్రశ్నలలో కొన్నింటిని ఆలోచన చేద్దాం.

"అపరిమితమైన దేవుని శక్తి చలించని వస్తువును ఎదుర్కొన్నప్పుడు ఏమి జరుగుతుంది?" పరస్పర విరుద్ధమైన దానికి దేవుని శక్తి వర్తించదు. ఈ ప్రశ్నలో ఉన్న "చలింపబడని వస్తువు" లేనే లేదు. ఈ ప్రశ్న కేవలం సిద్ధాంతపరమైనది. వాస్తవాన్ని అది తప్పిస్తుంది.

అలాటిదే మరొక ప్రశ్న: "దేవుడు గతాన్ని మార్చి వేస్తాడా?" ఊహాజనికమైన ఈ ప్రశ్న గతించిపోయిన దానికి సంబంధించింది; సమయానికి సంబంధించినంతమట్టుకు, నిత్యత్వంలో అసలు అదిలేదు. దుష్టుడై మరణించినవాని రక్షణను గురించి ప్రార్థించకుండునట్టు ఈ ప్రశ్నకు జవాబే మనలను నిలుపుతుంది.

ఇతర ప్రశ్నలు కొన్ని సార్లు కష్టంగా ఉంటాయి: "దేవుడు అబద్ధమాడగలడా?"; "ఆయన పాపము చేయగలడా?"; "ఆయన చనిపోగలడా?" ప్రతి జవాబు కూడా "లేదు" అని ఉరుము శబ్దంతో చెప్పాలి. ఈ కార్యాలు ఆయన స్వభావానికి విరుద్ధమైనవి. ఆయన పరిపూర్ణమైన సత్యస్వరూపి గనుక ఆయన అబద్ధమాడనేరడు (యిర్మీయా 10:10). ఆయన పాపము చేయనేరడు ఎందుకంటే ఆయన పరిపూర్ణుడగు పవిత్రుడు (1 యోహాను 3:2, 3). ఆయన చనిపోలేడు ఎందుకంటే ఆయనే జీవమైయున్నాడు (కీర్తన. 36:9; 133:3బి). దేవుడు తన స్వభావమునకు విరోధముగా ఏమియు చేయనేరడు. క్రమము తప్పి ప్రవర్తించేలాటి బలహీనుడు కాడని దేవునికి మనం కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తాం. ఆయన నమ్మదగిన దేవుడు (ద్వితీయో. 7:9; 1 కొరింథీ. 10:13). తన స్వభావము నుండి ఆయన చలించేవాడు కాదు (యాకోబు 1:17, 18).

చివరిగా, "ఎన్నడైనా దేవుడు తన శక్తిని పరిమితిలో ఉంచుకుంటాడా?" ఈ ప్రశ్నకు జాగ్రత్తగా జవాబు చెప్పాలి. సర్వశక్తి కలిగియుండడం దేవుని స్వభావమైయుందని జ్ఞాపకముంచుకోవాలి. అందునుబట్టి, తన శక్తినీ తన సర్వశక్తి యొక్క శక్తినీ హద్దుల్లో ఉంచుకొనడం, ఆయన స్వభావమునకు విరుద్ధం. ఏదియెలాగున్నా, తన అనంత జ్ఞానంలో అపరిమితమైన శక్తిని పరిపూర్ణంగా నిర్ణయించుకున్న మార్గాల్లో తన అనంతమైన చిత్తాన్ని నెరవేర్చుకోడానికిగాను ఉపయోగించుకొన ఆయన కోరుకోవచ్చు. లేఖనాల్లో ప్రేమాతిశయముచేత బహుగా హెచ్చింపబడిన ఒక లేఖన భాగం వెనుక యిది ఉంది. వెలిగించబడడానికి మనం వెదకుతూ ఉండగా, ఒక వేళ పౌలుయొక్క ప్రార్థనే మన అందరి ప్రార్థనయై ఉండాలి:

> మరియు మీ మనో నేత్రములు వెలిగింపబడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమునుబట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో, మీరు తెలిసికొనవలెనని, మన ప్రభువైన యేసు క్రీస్తుయొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించునట్లు నేను నా ప్రార్థనలయందు మిమ్మును గూర్చి

విజ్ఞాపనము చేయుచున్నాను. ఆయన ఆ బలాతిశయముచేత క్రీస్తును మృతులలోనుండి లేపి, సమస్తమైన ఆధిపత్యముకంటెను ఆధారముకంటెను శక్తికంటెను ప్రభుత్వము కంటెను, ఈ యుగమునందు, మాత్రమే గాక రాబోవు యుగమునందును పేరుపొందిన ప్రతి నామముకంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయనను తన కుడి పార్శ్వమున కూర్చుండ బెట్టుకొని యున్నాడు (ఎఫెసీ. 1:17-21).

సూచనలు

[1]W. F. Albright, *Archaeology and the Religion of Israel* (Baltimore: Johns Hopkins, 1956), 72. [2]Carl F. H. Henry, *God, Revelation and Authority*, vol. 1, *God Who Speaks and Shows* (Waco, Tex.: Word Publishing Co., 1976). See the subject index in this volume for "Deism," "Pantheism," and "Process Philosophy-Theology," or consult any standard theological reference work.

## ఉన్న సమస్తానికి ప్రభువు దూరంగా సింహాసనాసీనుడై యున్నాడు

ఉన్న సమస్తానికి ప్రభువు, దూరంగా సింహాసనాసీనుడై యున్నాడు,
నీ మహిమ సూర్య నక్షత్రములనుండి ప్రజ్వరిల్లుతుంది;
ప్రతి పరిధికి కేంద్రమును ఆత్మయునై యున్నావు,
అయినా ప్రతి ప్రేమా హృదయానికి ఎంత సమీపమైయున్నావు!

మా జీవిత సూర్యుడా, వేగముగా కదులు నీ కిరణం
మా త్రోవపైన పగటి ప్రకాశమును పోయుచున్నది;
మా నిరీక్షణా నక్షత్రమా, నీ మృధువైన కాంతి
రాత్రులయొక్క దీర్ఘ ఉత్సాహాన్ని భద్రంగా కాస్తుంది.

నీ చిరునగవు వెనుకకు తీసిన మా అర్ధరాత్రి యౌతుంది;
నీ కృపా అరుణోదయమే మా పట్టపగలై యుంటుంది;
మా వానవిల్లు యొక్క వంపే నీ కృపా చిహ్నము;
పాపము యొక్క మేఘము తప్ప సమస్తమును నీవే!

క్రిందను, మీదను ఉన్న సమస్త ప్రాణమునకు ప్రభువా,
ఎవని వెలుగు సత్యమో, ఎవని వేడిమి ప్రేమయో,
నిరంతరం అధిక కాంతిగల నీ సింహాసనం ఎదుట
మా సొంత ప్రకాశమును మేము కోరము.

నీ సత్యమును దయచేసి మమ్ము స్వతంత్రులుగా చేయుము,
నీ కొరకు మండే రేపబడిన హృదయాలను;
సజీవమైన నీ బలిపీఠాలన్నీ చెప్పుకునేలా
ఒక పరిశుద్ధమైన రాత్రిని, ఒక పరలోకపు జ్వాలనిమ్ము.

ఆలివర్ వెండల్ హోమ్స్ (1809–94) అనే ఒక అమెరికా దేశపు కవిచేత ఈ మాటలు వ్రాయబడ్డాయి; ఆంగ్ల భాషలో దేవుని యొక్క సర్వత్రపు ఉనికి బహు అందమైన ప్రతిపాదనగా భావించబడింది (ACU Press, Abilene, TX. అనుమతితో కోట్ చేయబడింది).